
సెక్రటేరియల్ ఎబిలిటీస్- 1987

కింది చిత్రంలో మూడు వృత్తాలున్నాయి. ఇవి భారతీయులు, రాజకీయవేత్తలు, వైజ్ఞానికులను సూచిస్తున్నాయి.దీనిని పరిశీలించి ఆయా ప్రశ్నలకు సమాధానం రాయండి.



1. వైజ్ఞానికులైన రాజకీయ వేత్తలు, కానీ భారతీయులు కాదు

1) b 2) d 3) f 4) e

2. రాజకీయవేత్తలయిన భారతీయులు కాని వైజ్ఞానికులు కానివారు.

1) g 2) d 3) b 4) c

3. భారతీయ వైజ్ఞానికులు, రాజకీయవేత్తలూ అయిన వారు

1) c 2) a 3) e 4)b

సూచన : కింద ఇచ్చిన మూడు ప్రశ్నల్లో ప్రతిదానికి నాలుగు పదాలు సూచించారు. ఈ నాల్గింటిలో 3 పదాలు ఒకే పోలికతో ఉండి, మిగిలినది భిన్నంగా ఉంటుంది. భిన్న పదాన్ని గుర్తించి దాన్ని సమాధానంగా గుర్తించండి?

4. 1) RSRT 2) EFEG 3) GHGI 4) OPQO

5. 1)AZBZ 2)CXDW 3) EVFU 4) GTHS

6. 1) నెమలి 2) కోబ్రా 3) ఏనుగు 4) కంగారు

7. జనవరి, జూన్ , జులై

1) వర్షాలు 2) వేసవి 3) మాసములు 4) పర్వదినాలు

8. **బొంబాయి, మద్రాసు, విశాఖపట్టణం**


1) రాజధాని 2) రేవు 3) భాష 4) రాష్ట్రం

9. కింద ఇచ్చిన పటానికి మూడు వైపులా గుర్తులు ఉన్నాయి. అయితే నక్షత్రం గుర్తుకు ఎదురుగా ఉన్న తలంపై ఏ గుర్తు ఉంది?



1) అడ్డ గుర్తు 2) త్రిభుజం 3) చతురస్రం 4) నక్షత్రం

10. **కింద ఇచ్చిన బొమ్మల ప్రకారం ప్రశ్న గుర్తు దగ్గర వచ్చే బొమ్మ?**



ఇక్కడ కొన్ని వచనాలు(స్టేట్‌మెంట్స్) ఇచ్చారు. వాటిని చదివి 11, 12, ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

వచనాలు :

1) A,B,C లు తెలివిగలవారు 2) A,D E,లు శ్రమజీవులు

3) D,C, E లు నిజాయితీపరులు 4) A,B,E లు సుఖజీవులు

11. **శ్రమజీవులు, సుఖజీవులు కానివారు ఎవరు?**

1) A 2) B 3) C 4) D

12. **శ్రమజీవులు, నిజాయితీ పరులు కానివారు ఎవరు?**

1) A 2) B 3) C 4) D

కింద ఇచ్చిన పదాల సహాయంతో ఖాళీలను పూరించండి. ప్రశ్నలో ఉన్న 4 పదాల్లో మొదటి, రెండవ దానికి ఉన్న అనుపాత సంబంధమే మూడు, నాలుగు పదాలకు ఉండాలి.

13. 2 : 9 : : 6 : ..... ?

1) 14 2) 25 3) 36 4) 49

14. **EFG : HU : : MNO : ..... ?**

1) STV 2) PGR 3) CDE 4) XYZ

15. ఓ వ్యక్తి లక్ష్యాన్ని సాధించిన ప్రతిసారీ ఓ రూపాయిని సంపాదిస్తాడు. ఓడితే ఓ రూపాయి కోల్పోతాడు. మెత్తం వంద (100) ప్రయత్నాలు చేసి రూ.36 సంపాదిస్తే అతడు ఎన్నిసార్లు?

1) 7 2) 84 3) 68 4) ఏదీ కాదు.

16. విద్యార్థి ఓ సంఖ్యను 2 తో భాగించి, 3 తీసివేయాలి. అయితే పొరపాటున ఆ సంఖ్యను 3 తో భాగించి,

2 తీసివేయగా14 జవాబు వచ్చింది. అయితే అసలు సంఖ్య?

1) 48 2) 64 3) 12 4) 96

17. ఓ వస్తువు అమ్మిన ధర, కొన్న ధర కంటే ఎంత ఎక్కువో, అంతే దాని కొన్నధర అయితే లాభశాతం?

1) 50 శాతం నష్టం 2) 100 శాతం లాభం

3) 100 శాతం నష్టం 4) 50 శాతం లాభం

18. **A** అనే క్లర్క్, 10 నిమిషాల్లో 500 పదాలు టైపు చేస్తాడు. **B** అనే క్లర్క్ 15 నిమిషాలలో 600 పదాలు టైపు చేస్తాడు. వారిద్దరూ కలిసి 3,600 పదాలను ఎన్ని నిమిషాల్లో టైపు చేస్తారు?

1) 50 2) 60 3) 35 4) 40

19. రమేష్ ఆగస్ట్ 12న జన్మించాడు. మోహన్ రమేష్ కంటే 11 రోజులు చిన్నవాడు. ఈ సంవత్సరంలో స్వాతంత్ర్య దినోత్సవం సోమవారం జరిగింది. అయితే మోహన్ పుట్టినరోజు ఏ వారం అవుతుంది.?

1) సోమవారం 2) ఆదివారం 3) మంగళవారం 4) బుధవారం

20. 5 బస్తాలు, **A,B,C,D,E** లను ఒకదానిపై ఒకటి అమర్చారు. **A, B** పై ఉన్నది **C, D** పై ఉన్నది. కాని **D, E**కు కిందగా, **A** కు పైగా ఉంటే మధ్యలో ఉన్న బస్తా?

1) A 2) B 3) C 4) D

21. గడియారాన్ని అద్దంలో చూడగా తొమ్మిదికి పావుగంట తక్కువ సమయాన్ని సూచిస్తోంది. ఇప్పటి అసలు సమయమెంత?

1) 9.15 2) 3.15 3) 3. 45 4) ఏదీకాదు

22. నడిచి వెళ్లే వారు ఎప్పుడూ రోడ్డు ఎడమవైపు నడవాలి. ఎందుకు?

1) కుడి భాగంలో ముందు నుంచి వచ్చే ట్రాఫిక్ ఉంటుంది.

2) ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే పోలీసులు శిక్షిస్తారు.

3) కుడిభాగం వాహనాలకు మాత్రమే

4) ఇది ప్రభుత్వ నిబంధన. దీనిని అందరు పాటించాలి.

23. కింది వాటిలో ఒకేజాతికి చెందనిది?

1) నలుపు 2) పసుపు పచ్చ 3) ఆకు పచ్చ 4) రంగు

24. పెద్ద కంపెనీలు గణనలకు కంప్యూటర్లు ఎందుకు వాడుతారు?

1) పెద్ద కంపెనీలు మాత్రమే ఈ యంత్రాల ఖర్చు భరిస్తాయి.

2) పెద్ద కంపెనీలు మాత్రమే వీటి గురించి తెలిసిన వారిని పనిలో నియమిస్తాయి.

3) ఇవి గర్వకారణమైనది

4) గణనలు చాలా కొద్ది తప్పులతో చేయవచ్చు.

25. ఓ నెలలో 7వ తేదీ ఆదివారం కంటే రెండు రోజుల ముందు వస్తే 27 తరువాత ఏ రోజు వస్తుంది.?

1) శుక్రవారం 2) శనివారం 3) గురువారం 4) సోమవారం

26. ఓ వస్త్రం ఎండుటకు 30 నిమిషాలు పట్టును. 4 వస్త్రాలు పక్కపక్కన ఎండబెడితే ఎంత సమయం పడుతుంది?

1) అరగంట 2) గంట 3) రెండు గంటలు 4) గంటన్నర

27. ఓ కిలోగ్రాము దూది, కిలోగ్రాము బియ్యంలలో స్ప్రింగ్ త్రాసులో ఏది ఎక్కువ బరువు సూచిస్తుంది?

1) దూది 2) బియ్యం 3) ఏదీ కాదు 4) తెలియదు

28. ఓ భవనానికి తప్పనిసరిగా ఉండాల్సినవి?

1) కుర్చీ, బల్లలు 2) గోడలు 3)ఇంట్లో ఉండేవారు 4) కిటికీలు

29. **మోహన్ ప్రయాణించే బస్సుకు నిప్పంటుకుంటే అతడు ఏం చేయాలి?**

1) బయటకు దూకి అగ్ని అని కేకలు వేయాలి.

2) కేకలు వేసి ప్రయాణీకులు బయటకు వెళ్లడానికి సహాయపడాలి.

3) చిన్న పిల్లలు, స్త్రీలను ముందు కిందికి దింపి మంటలు ఆర్పడానికి సహాయపడాలి.

4) నీళ్ళకోసం పరుగెత్తాలి.

30. **మీ వయస్సెంత అని గోపాల్ తన తండ్రినడగ్గా, ఇప్పుడు నీ వయస్సు నువ్వు పుట్టినప్పటి నా వయస్సుకు సమానమని చెప్పాడు. తండ్రి ప్రస్తుత వయస్సు 42 సంవత్సరాలైన, మూడు సంవత్సరాల తర్వాత గోపాల్ వయస్సెంత?**

1) 21 2) 24 3) 18 4) 15

31. **సతీష్ సుభాష్ కంటే చిన్నవాడు. కిరణ్ సతీష్ కంటే చిన్నవాడు. అయితే**

1) సుభాష్ కిరణ్ కంటే పెద్దవాడు

2) కిరణ్ సుభాష్ కంటే పెద్దవాడు

3) సుభాష్, కిరణ్ సమానులు

4) ఏదీకాదు

32. **తరగతిలోని విద్యార్థులందరూ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. సోహన్ అదే తరగతివాడు కాబట్టి,**

1) సోహన్ ఉత్తీర్ణుడు కాలేదు 2) సోహన్ ఉత్తీర్ణుడైనాడు

3) ఏదీ నిశ్చితంగా చెప్పలేం 4) ఏదీకాదు

33. **మానవుడు తన కొడుకు కంటే ఎప్పటికీ?**

1) పొడవైన వాడు 2) బుద్ధిమంతుడు

3) నల్లనివాడు 4) పెద్దవాడు

34. **భార్యకు తప్పనిసరిగా ఉండేది .....**

1) పిల్లలు 2) భర్త 3)ఇల్లు 4) ప్రేమ

35. **ఓ ఆఫీసులో జేమ్స్, సోహన్ కంటే పెద్ద హోదా కలవాడు, రాహుల్, సోహన్ కంటే చిన్న హోదావాడు, అందరికంటే చిన్నహోదాలో ఉన్నవాడు?**

1) సోహన్ 2) రాహుల్ 3) జేమ్స్ 4) సోహర్, రాహుల్

36. తరుణ్ A నుంచి 5 కి.మీ. తూర్పువైపునకు వెళ్ళి ఎడమవైపునకు తిరిగి 4 కి.మీ. ఉత్తరముువైపు నడిచి మళ్లీ ఎడమ వైపునకు తిరిగి 3 కి.మీ. నడిచిన, తరుణ్ ఇప్పుడు ఏ దిశలో ఉన్నాడు.

1) ఉత్తరం 2) తూర్పు 3) దక్షిణం 4) పడమర

37. కింది వాటిలో భిన్నమైనది?

1) నీరు 2) పాలు 3) బీరు 4) పండ్లు

38. ఒక తరగతిలో మొహన్‌కు సైమన్ కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. అందరికంటే తక్కువ మార్కులెవరికి వచ్చాయి?

1) హరి 2) సైమన్ 3) మోహన్ 4) సైమన్,హరి

39. భిక్షకులకు దానం ఇవ్వకూడదు, ఎందుకంటే..

1) అది చాలా చెడ్డ అలవాటు
2) చట్టరీత్యా నిషిద్ధం
3) భిక్షకులను ఏదైనా పని చేయమని ప్రోత్సహించాలి
4) చాలామంది భిక్షకులు చెడ్డ పనులు చేస్తారు.

40. ఆవుకు లేనిది?

1) గుండె 2) కొమ్ము 3) దూడ 4) తోక

1. కింది గద్యభాగం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి.

యవతరం సహజంగా ఆవేశాలకు, ఉత్సాహానికి ప్రతిరూపం. ఉడుకు రక్తంతో ఉన్న యువతరం సాధించలేని కార్యం ఉండదు. కాని ప్రకృతి సహజమైన ఆవేశాన్ని అరికట్టి సవ్యమైన మార్గంలోకి మరలిస్తే యువతరం చైతన్య స్రవంతిలో పురోగామిగా రూపొందుతుంది. ఏ దేశమైనా ముఖ్యంగా ఎదుర్కొనేది ఆర్థిక సమస్య. ఈ సమస్య మిగిలిన సమస్యల కంటే బలీయమైనది, యువతరాన్ని అడుగడుగునా నిరుత్సాహపెట్టేది. విద్యావంతులైన యువకులు తమ సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి అనుగుణంగా ఉపయోగిస్తే సమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. సమాజం పురోగమించాలంటే యువతరం తమ వ్యక్తిగత సమస్యలను పక్కన పెట్టి సమాజం కోసం పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యక్తి వ్యక్తిగానే కాక సమాజంలో భాగంగా, ఓ సామూహిక శక్తిగా వ్యవహరించిననాడు ఈ సమస్య దేశాన్ని అంతగా బాధించదు. భారతదేశం ఆర్థిక సమస్యను ఎదుర్కొనడం కేవలం వనరుల లేమివల్ల కాదు. మనకు లభించిన వనరులను సద్వినియోగ పరచుకోవడానికి తగినంత కృషి జరగడం లేదు. సాంకేతిక విద్యల్లో ప్రావీణ్యం సంపాదించిన యువత, తమ విద్యను దేశం కోసం ఉపయోగించడం ఆవశ్యకం. తమ విద్యకు,

సమర్ధతకు తగిన గుర్తింపు దక్కటం లేదన్న అసంతృప్తి యువతరం విదేశాలకు వలస పోవడానికి దోహదం చేస్తోంది. అసంతృప్తి ప్రబలినప్పుడు అరాచకమైన సమ్మెలకు దారితీసి దేశ శాంతిని భంగపరుస్తుంది.

41. ప్రతీ దేశం ఎదుర్కొనే సమస్యల్లో ముఖ్యమైనది?

1) ఆహార సమస్య
2) సాంఘిక సమస్య
3) ఆర్థిక సమస్య
4) కాలుష్య సమస్య

42. ప్రతిమనిషి ఏ విధంగా భావించాలి?

1) స్వతంత్ర వ్యక్తిగా
2) సమాజంలో ఓ భాగంగా
3) స్వతంత్ర శక్తిగా
4) బలమైన వ్యక్తిగా

43. యువకులు విదేశాలకు వలస పోవటానికి కారణం?

1) ధన సంపాదన
2) విజ్ఞాన సముపార్జన
3) తగిన గుర్తింపు లేకపోవుట
4) కీర్తి కాంక్ష

44. యువకుల్లో సాధారణంగా అధికంగా ఉండే గుణం?

1) విజ్ఞానం
2) కోపం
3) బాధ
4) ఉత్సాహం

45. సాంకేతిక శాస్త్రాల్లో తాము సంపాదించిన విజ్ఞానాన్ని యువకులు దేనికోసం వినియోగించాలి?

1) ముందుతరంకోసం
2) తమ అభివృద్ధికోసం
3) దేశం కోసం
4) రాష్ట్రం కోసం

46. ఎవరికి సాధించలేని కార్యమంటూ ఉండదు?

1) కష్టజీవులు
2) యువకులు
3) విద్యావంతులు
4) ఉత్సాహవంతులు

47. యువకులు సమాజాభివృద్ధి కోసం వేటిని లక్ష్యపెట్టరాదు

1) సొంత సమస్యలు
2) ఆర్థిక సమస్యలు
3) సాంఘిక సమస్యలు
4) ప్రపంచ సమస్యలు

48. యువకుల్లో అసంతృప్తి ఎక్కువైతే కలిగేది ?

1) రక్తపాతం 2) అసమర్థత

3) అశాంతి 4) నిరుద్యోగం

49. యువకులు ఆర్థికంగా ఇబ్బందులకు గురికావటానికి కారణం

1) దేశాభివృద్ధికి 2) జ్ఞానాభివృద్ధికి

3) ధన సంపాదనకు 4) రాష్ట్రాభివృద్ధికి

50. భారతదేశం ఆర్థికంగా ఇబ్బందులకు గురికావటానికి కారణం ?

1) వనరులు లేకపోవటం 2) సాంకేతిక విజ్ఞాన లోపం

3) వనరులను ఉపయోగించుకోలేకపోవటం 4) సోమరితనం

2. కింది గద్యభాగాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి?

దేవాలయాలు పురాతన సంస్కృతికి నిలయాలు. ప్రాచీనులు భగవంతుడిచ్చిన కళా ప్రతిభలను దేవాలయాలలో ప్రదర్శించి తరించి శాశ్వత కీర్తిని సంపాదించుకున్నారు. ప్రాయికంగా జనులు నిరక్షరాస్యులుగా ఉన్నా, వారి జీవిత సాఫల్యానికి కావలసిన చతుర్విధ పురుషార్థాలకు సంబంధించిన జ్ఞానాన్ని ఆ దేవాలయాలే ప్రసాదిస్తూ ఉండేవి. నృత్యం, సంగీతం, శిల్పం వంటి కళలకు దేవాలయాలే పట్టుగొమ్మలై విలసిల్లాయి. ఆనాటి భారతీయులకు సర్వస్వం దేవాలయాలే. వాటిని రక్షించుకోవడమే తమ సంస్కృతిని, వ్యక్తిత్వాన్ని రక్షించుకోవడమని విశ్వసించే వాళ్ళు. తమ ప్రాణాలకన్నా అధికమైన ధర్మంపై కత్తిగట్టి దక్షిణాపథంపై దండెత్తి వచ్చిన ఇస్లాం శక్తికి ఎదురొడ్డి నిలిచిన విజయ నగరాధీశులకు అంగ బలాన్ని, అర్థబలాన్ని ఇచ్చింది హంపీ విరూపాక్ష స్వామి దేవాలయ భాండాగారమే. లోకహితం కోరి ఎన్నో ధర్మకార్యాలు చేయాలనేది ఆనాటి శ్రీమంతుల ఆదర్శం. మహారాజులు మొదలైన వాళ్ళు శత్రువులను జయించిన తరువాత, కొన్ని పవిత్ర సందర్భాల్లోను దేవాలయాల్ని కట్టించేవారు. దేవతారాధనకు భంగం కలిగించినవారు ధర్మచ్యుతులౌతారని శాసనాల్లో రాయించారు. ఈ దేవాలయాలు పవిత్ర నదీ తీరాల్లోనూ, మహోన్నత గిరి శిఖరాలపైన, సాగర తీరాలలోనూ ఎక్కువగా వెలిశాయి. వేదర్షులకు ప్రకృతే దేవాలయం.

51. శిల్పం, సంగీతం మొదలైనవి?

1) విద్యలు 2) వాఙ్మయం 3) కళలు 4) విజ్ఞానం

52. మహమ్మదీయుల్ని ఎదిరించిన హిందూ చక్రవర్తులు

1) పల్లవులు 2) విజయనగర రాజులు 3) శాతవాహనులు 4) శకులు

53. **దేవాలయాలు ఎక్కువగాఎక్కడ వెలిశాయి.?**

1) నగరాలు 2) అరణ్యాలు 3) కొండల మీద 4) గ్రామాలు

54. **వేదర్షులు .... దేవాలయాలను కట్టించేవాళ్ళు?**

1) అరణ్యాలను 2) పర్వతాలను 3) ప్రకృతిని 4) అక్రమాలను

55. **రాజులు ఎప్పుడు దేవాలయాలను కట్టించేవాళ్ళు?**

1) సంతానం కలిగినప్పుడు 2) శత్రువులను జయించినప్పుడు
3) శత్రువులు దండెత్తినపుడు 4) శత్రువులపై దండెత్తినప్పుడు

56. **దేవాలయాలు వేటికి ఆటపట్టుగా విలసిల్లాయి**

1) సంపదలకు 2) విలాసాలకు 3) కళలకు 4) వైరాగ్యానికి

57. **భారతీయులు దేన్ని తమ ప్రాణం కన్నా గొప్పగా భావిస్తారు?**

1) ధనాం 2) ధర్మం 3) సంస్కృతి 4) మతం

58. **దేవాలయాలను రక్షించుకోవడాన్ని దేన్ని రక్షించుకోవడంగా భావించేవాళ్ళు?**

1) సంస్కృతిని 2) ఆచారాలను 3) విశ్వాసాలను 4) మతాన్ని

59. **జీవితం సఫలం కావడానికి కావలసినవి?**

1) పురుషార్థాలు 2) సుఖాలు 3) దేవాలయాలు 4) ధర్మకార్యాలు

60. **దేవతారాధనకు భంగం కలిగించిన వాళ్ళు ఏమౌతారు?**

1) చనిపోతారు 2) ధర్మచ్యుతులవుతారు 3) పాపాన్ని పొందుతారు 4) నరకం అనుభవిస్తారు

కింద ఇచ్చిన వాక్యాలు సరైన క్రమంలో లేవు. వాటిని పరిశీలించి, అన్వయించి సరైన వరసును గుర్తించండి.

61. 1. మొట్టమొదట తేజ్ అనే పత్రికలో చేరాడు
2. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడై పత్రికా రచయితగా జీవితాన్ని ప్రారంభించాడు

3. షోయబుల్లా ఖాన్ 1920, అక్టోబర్ 12న జన్మించాడు.

4. తేజ్ పత్రికలో ఆయన ఘాటైన వ్యాసాలు రాసేవాడు.

1) 2, 1, 3, 4 2) 3, 2, 1, 4,

3) 1, 2, 3, 4 4) 4, 1, 2, 3.

62. 1. వాళ్లనే మనం మహాత్ములని అంటాం.

2. ఇతరులకు నీతులు బోధించడం సులభం.

3. కాని స్వయంగా ఆచరించటం కష్టం.

4. ఆచరించి చూపేవాళ్ళు అరుదుగా ఉంటారు.

1) 3, 4, 2, 1 2) 1, 4, 2, 3

3) 1, 3, 2, 4, 4) 2, 3, 4, 1

63. 1. ఆ రోజు భక్తులు అశేషంగా ఈ క్షేత్రాలకు వెళ్తారు

2. వీటిలో అహోబిళం, సింహాచలం, యాదగిరి, మంగళగిరి, మొదలైన క్షేత్రాలు బాగా ప్రసిద్ధి చెందినవి.

3. నరసింహజయంతినాడు ఈ క్షేత్రాలలో ఉత్సవాలు గొప్పగా జరుగుతాయి.

4. ఆంధ్రప్రదేశ్‌లో నరసింహ క్షేత్రాలు ఎన్నో ఉన్నాయి.

1) 2, 3, 4, 1 2) 4, 2, 3, 1

3) 1, 3, 2, 4, 4) 3, 1, 4, 2

64. 1. కొమరవెల్లి జనగామ తాలూకాలోని గ్రామం.

2. మల్లికార్జున స్వామి ఆ గుడిలోని దేవుడు.

3. ఇది జనగామకు 28 మైళ్ళ దూరంలో ఉంది.

4. ఇక్కడ గుడి గుట్టపై గల గుహల్లో ఉంది.

1) 4, 3, 2, 1 2) 3, 1, 4, 2 3) 2, 4, 3, 1 4) 1, 3, 4, 2

65. 1. కనుక విద్యలో ఏకాగ్రత లభిస్తుంది.

2. ఈ దిశలో బుద్ధి చాలా సూక్ష్మంగా ఉంటుంది.

3. అటువంటివాడు విద్యార్థి దశలో విద్యను చక్కగా సాగిస్తాడు.

4. విద్యార్థి అనగా విద్యను కోరేవాడు.

1) 3, 2, 1, 4 2) 1, 4, 2, 3 3) 4, 3, 2, 1 4) 2, 1, 4, 3

66. 1. అవి అనుభవజ్ఞులకూ ఆందోళన కలిగిస్తాయి.
2. అప్పుడే వారి విద్య చక్కగా సాగుతుంది.
3. కాబట్టి విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలి.
4. రాజకీయాలు చిక్కులతో కూడినవి.
1) 3, 2, 1, 4 2) 4, 1, 3, 2
3) 1, 2, 3, 4 4) 4, 3, 2, 1

67. 1. కాని ఉద్యోగాల సంఖ్య తక్కువ.
2. ఉద్యోగం కావలసినవాళ్ళ సంఖ్య ఎక్కువ.
3. ఉద్యోగాలు రానివాళ్ళు సొంతకాళ్ళ మీద బతకడానికి ప్రయత్నించాలి.
4. కాబట్టి ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి సమర్థులను ఎంపిక చేస్తుంది.
1) 2,1, 4, 3 2) 4, 1, 3, 2
3) 1, 4, 2, 3 4) 3, 1, 4, 2

68. 1. హృదయానందం కల్గించే వాటిని లలితకళలని అంటారు.
2. కళలంటే విద్యలు.
3. ఇవి అరవై నాలుగని మన పూర్వీకులు చెప్పారు.
4. ఇవి మానవుడికి సహజంగా వస్తాయని అంటారు.
1) 4, 3, 1, 2, 2) 2, 3, 1, 4,
3) 2, 3, 4, 1 4) 1, 3, 2, 4

69. 1. మనదేశం వ్యవసాయ దేశం.
2.కాబట్టి వారు ఏదైనా కుటీర పరిశ్రమ చేపడితే బాగుంటుంది.
3. సంవత్సరం పొడవునా రైతులకు పని ఉండదు
4. తీరిక సమయాల్లో పనిలేక వారు బాధపడుతుంటారు
1) 1, 3, 2, 4 2) 1, 3, 4, 2
3) 3, 4, 1, 2 4) 4, 3, 1, 2

70. 1. సెలవుల్లో విద్యార్థులు ఏదో ఓ సమాజ కార్యాన్ని నిర్వర్తించడం ఈ పథక లక్ష్యం.
2. అందుకే ప్రతి కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రవేశపెట్టారు.
3. నేటి విద్యార్థులే రేపటి పౌరులు.

4. వారి శక్తి సామర్థ్యాలు, సమాజానికి ఉపయోగపడాలి

1) 1, 2, 3, 4 2) 3, 4, 2, 1,

3) 3, 4, 1, 2, 4) 4, 3, 1, 2

71. 1. భారతీయ భాషలన్నీ ఈ విజ్ఞానం వల్ల ఎంతో కొంత లాభపడ్డవే.

2. సంస్కృతం అతి ప్రాచీన భాష.

3. ఎంతో విజ్ఞాన సంపద వున్న భాష కూడా.

4. ఈ భాషను వ్యాప్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

1) 2,3,4,1 2) 2,4,3,1

3) 3,2,1, 4, 4) 2,3,1, 4

72. 1.ధనం వల్ల సుఖం కల్గుతుంది

2. వినయం వల్ల పాత్రత లభిస్తుంది

3. విద్య వల్ల వినయం ఏర్పడుతుంది

4. పాత్రత వల్ల ధనం చేకూరుతుంది

1) 3, 1, 2, 4 2) 1, 2, 4, 3

3) 1, 2, 3, 4 4) 3, 2, 4, 1

73. 1. నిరుద్యోగ సమస్య నిరక్షరాస్యుల వల్ల ఏర్పడింది కాదు.

2. విద్యావంతులు గుమస్తా పని చేయడానికే కుతూహలపడుతున్నారు.

3. వారు చదివిన చదువు అందుకే ఉపయోగపడుతుంది.

4. విద్యావంతుల విషయంలోనే ఇది సమస్యగా పరిగణమించింది.

1) 4, 3, 2, 1, 2) 2, 1, 4, 3

3) 1, 4, 2, 3 4) 1, 4, 3, 2

74. 1. తమ పని వదులుకొనైనా ఇతరులకు సహాయపడే వాళ్ళు ఉత్తములు.

2. తమ పని మాత్రమే చేసుకొనేవాళ్ళు అధములు.

3. ఇతరుల పనులను చెడగొట్టి తమ పనులు చేసుకొనేవాళ్ళు రాక్షసులు.

4. తమ పనులు చేసుకుంటూ ఇతరులకు సహాయపడే వాళ్ళు మధ్యములు.

1) 3, 2, 4, 1, 2) 1, 4, 2, 3

3) 1, 2, 4, 3 4) 1, 4, 3, 2

75. 1, మనం తప్పులు చేస్తూనే ఉంటాం.

2. తప్పులు చేయడం మానవ స్వభావం.

3. అయినా వాటికి ఒక పరిమితి ఉంటుంది.

4. తప్పు చేసినపుడు పశ్చాత్తాప పడడం ఉత్తమ లక్షణం.

1) 4, 1, 2, 3,
2) 1, 2, 4, 3
3) 2, 1, 3, 4
4) 1, 2, 3, 4

76. 1. ఈనాటి విద్యావకాశాలను కొద్దిమంది మాత్రమే వినియోగించుకుంటున్నారు.

2.ప్రభుత్వం అందరికీ విద్యావకాశాలు అందేట్లు చూడాలి.

3. దేశం తప్పక పురోగతిని సాధిస్తుంది.

4. మన దేశంలో చాలామంది బీదవారు ఉండడమే దీనికి కారణం.

1) 1, 2, 3, 4
2) 1, 4, 3, 2
3) 1, 4, 2, 3
4) 2, 3, 1, 4

77. 1. రామదాసు ప్రభుత్వ డబ్బుతో భద్రాచల దేవాలయాన్ని బాగు చేయించాడు.

2. రామదాసు పూర్తి పేరు కంచర్ల గోపన్న

3. ఇతడు రామభక్తి పరాయణుడు

4. తానీషా ఆయనను పన్నెండేళ్ళు చెరసాలలో బంధించాడు.

1) 1, 4, 2, 3
2) 2, 3, 1, 4
3) 2, 3, 4, 1
4) 1, 3, 2, 4

78. 1. చాలామంది విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటారు.

2. అందరికీ ఆ అదృష్టం ఉండదు.

3. కొందరు జన జీవితాల్లో చదువు నేర్చుకుంటారు.

4. వాళ్ళ అనుభవాలే వాళ్ళ పాఠ్యగ్రంధాలు.

1) 3, 4, 1, 2
2) 1, 2, 3, 4
3) 2, 1, 3, 4
4) 1, 3, 2, 4

79. 1. బాల్ పెన్నుల వాడకం ఎక్కువైంది.

2. ఇటీవల కాలంలో సిరా పెన్నుల వాడకం తగ్గిపోయింది.

3. బాల్ పెన్నుల్లో కూడా సిరా ఉంటుంది.

4. అయితే ఈ సిరా మామూలు సిరా కంటే విలక్షణమైంది.

1) 3, 4, 1, 2,
2) 2, 1, 4, 3
3) 2, 1, 3, 4
4) 3, 4, 2, 1

80. 100903+ 100003+100004 = ?
1) 100911
2) 300912
3) 300910
4) 100913

81. 140లో 20 శాతం?
1) 28
2) 7
3) 10
4) 14

82. 987−876+765−654+543 =
1) 765
2) 654
3) 444
4) 111

83. 1+2+3 ..... + 40 =
1) 720
2) 620
3) 820
4) 920

84. 9/6 × 40/80 × 6/3 ÷ 3/4 =
1) 2
2) 3
3) 4
4) 1

85. 20/3 − 50/6 + 35/3 =
1) 20/3
2) 30
3) 50/3
4) 35/2

86. 7/3 − 3/7 + 5/9 × 8/7 ÷ 4/3 =
1) 5/21
2) 8/21
3) 50/21
4)9/21

87. 100 : x = 47 : 94 అయితే x విలువ
1) 100
2) 200
3) 300
4) 400

88. $f(x) = x^2 + x^2$ అయితే f(2)=
1) 11/4
2) 17/4
3) 15/4
4) 13/4

89. ఓ సంఖ్య దాని విలోమాల మొత్తం 5/2 అయితే ఆ సంఖ్య

1) 5 2) 3 3) 1 4) 2

90. ఓ చతురస్రపు వైశాల్యం 441 చ.మీ. అయితే దాని భుజం?

1) 21 మీ 2) 19 మీ 3) 22 మీ 4) 23 మీ

91. $4+\sqrt{5/4}-\sqrt{5}$ =

1) $\frac{21-8\sqrt{5}}{11}$ 2) $\frac{21-\sqrt{5}}{11}$ 3) $\frac{21-8\sqrt{5}}{11}$ 4) $\frac{21+\sqrt{5}}{11}$

92. ఈ శ్రేణిలో వచ్చే తర్వాతి సంఖ్య 1/2, 3, 1/4, 5, 1/6.....

1) 9 2) 1/7 3) 8 4) 7

93. ఈ శ్రేణిలో వచ్చే తర్వాతి సంఖ్య 1/2, 1/4, 1/8.....

1) 1/16 2) 1/35 3) 1/36 4) 1/64

94. **A** ఓ పనిని 4 రోజులలో చేయగలడు. ఇదే పనిని **B** 12 రోజులలో చేస్తాడు. A,Bలు ఇద్దరు కలిసి ఆ పనిని ఎన్ని రోజుల్లో చేయగలరు?

1) 16 2) 8 3) 3 4) 4

95. ఓ పుస్తకం, ప్రకటన వెల ₹ 120. దానిపై 10శాతం రాయితీ ఇస్తే, ఆ పుస్తకం అమ్మకం ధర?

1) ₹ 200 2) ₹ 189 3) ₹190 4) ₹ 220

96. ఓ సంఖ్యలో 1/4 వంతు 25 అయితే ఆ సంఖ్యలో 10 శాతం?

1) 20 2) 30 3) 40 4) 10

97. $(\sqrt{3}/2)^2$ **+ x = 19/4 , x** విలువ?

1) 2 2) 19 3) 9 4) 4

98. 0, 3, 4, 13ల సరాసరి

1) 4 2) 9 3) 5 4) 6

99. ఒక పుస్తకం ధర ₹ 2, పెన్సిల్ ధర 50 పైసలు. పుస్తక, పెన్సిల్ ధరల నిష్పత్తి

1) 4 : 1 2) 1: 4 3) 1 : 25 4) 25 :1

100. **(1/2+1/4) x 12 – (1/3+1/6)x 8 =?**

1) 4 2) 6 3) 5 4) 8